# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

బుధవారం 8 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 8, 2023
WARANGAL HANUMAKONDA
పేజీలు PAGES : 16


## చకచకా ఐడీవోసీ నిర్మాణం


వరంగల్‌లో చకచకా సాగుతున్న ఐడీవోసీ నిర్మాణ పనులు

- చురుగ్గా సాగుతున్న ఫౌండేషన్ పనులు
- పదకొండు మంది అధికారులకూ క్వార్టర్లు
- పద్దెనిమిది నెలల్లో పూర్తి చేసేందుకు ప్లాన్
- పర్యవేక్షిస్తున్న ఆర్అండ్‌బీ ఇంజినీర్లు

2

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇప్పుడు ఎక్కడ చూసినా జలకళ కనిపిస్తోంది. కొత్తగా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడంతో పాటు ఎస్సారెస్పీ, దేవాదుల ప్రాజెక్టుల స్థిరీకరణతో ఉమ్మడి జిల్లాలోని దాదాపు ప్రతి చెరువుకూ నీళ్లు చేరాయి. వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో సాగునీటి శాఖ పరిధిలో 6,030 చెరువులు, పెద్ద కుంటలు ఉన్నాయి. వీటిలో 2,804 చెరువులు ఇప్పుడు అలుగు పోస్తున్నాయి. మరో 3,218 చెరువులు సగటున 75 శాతం నుంచి పూర్తిగా నిండి ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు అన్ని చెరువుల్లోకి పూర్తిగా నీళ్లు చేరలేదు. ఇప్పుడు మండు వేసవిలోనూ నిండుగా నీళ్లు ఉంటుండడంతో గ్రామాల్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొన్నది. చెరువులు అలుగు పడుతున్న దృశ్యాలు పల్లెలకు నిండుదనం తెచ్చాయి. ఈ సారి వానకాలానికి సమానంగా యాసంగిలో వరి సాగయ్యే పరిస్థితి ఉన్నది.

- వరంగల్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)







# జల సిరి

## నిండుకుండల్లా ఉమ్మడి వరంగల్ జిల్లా చెరువులు

- తాగు, సాగు నీటికి తప్పిన గోస
- పుష్కలంగా నీటి వనరులతో ప్రతి ఎకరాకు సాగులోకి..
- ఎస్సారెస్పీ, దేవాదులతో మెరుగైన నీటి లభ్యత
- పచ్చబడిన 14 లక్షల ఎకరాల ఆయకట్టు
- ఆరు జిల్లాల్లో 6,030 చెరువులు
- మిషన్ కాకతీయతో పెరిగిన నీటి నిల్వ సామర్థ్యం
- ఈ దఫా వానకాలంతో సమానంగా యాసంగిలో పంటలు సాగయ్యే అవకాశం

2లో


గీసుగొండ : కీర్తినగర్‌లో స్థానికులను పలకరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

16

## కాంగ్రెస్‌కు ఓటేస్తే ఢిల్లీకి గులాంగిరే..

- పోరాడి తెలంగాణ సాధించుకున్నాం
- కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మితే ప్రజలకు అధోగతే..
- సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం సమగ్రాభివృద్ధి
- ప్రజలను మోసం చేయడం రేవూరి నైజం : ఎమ్మెల్యే చల్లా
- గ్రేటర్ 15,16, 17వ డివిజన్లలో ఎన్నికల ప్రచారం


గిర్మాజీపేట : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేందర్

11

## కాంగ్రెసోళ్లను నమ్మితే ఆగమే..

- మైనార్టీల సంక్షేమానికి సర్కారు తపెద్దపీట
- 'తూర్పు'లో మసీదుల అభివృద్ధికి నిధులు కేటాయించా
- మరోసారి భారీ మెజార్టీ అందించాలి : ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- బీఆర్ఎస్‌కు ఆటో యూనియన్ నాయకుల మద్దతు

## అభివృద్ధిలో తెలంగాణ నంబర్‌వన్



తానేదార్‌పల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

- దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాల అమలు
- సీఎం కేసీఆర్ పాలనలో పెరిగిన తలసరి ఆదాయం
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

5

## గ్యారెంటీ సీఎం కేసీఆరే..

- అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న బీఆర్ఎస్
- గ్యారెంటీ లేని కాంగ్రెస్, దొంతి మాటలకు మోసపోవద్దు
- మాధవరెడ్డి, రేవూరి నీతిమాలిన కుట్రలను తిప్పికొట్టాలి
- నర్సంపేటలో 50 వేల మెజార్టీతో గెలుస్తా
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ధీమా
- పెద్దికి బ్రహ్మరథం పట్టిన గ్రామాలు

3లో


నెక్కొండ మండలం పనికరలో బతుకమ్మలతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు